వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 19 జూలై 2025

## మంత్రి నీ కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఎండిషఫీ నాయక్

లక్కిరెడ్డిపల్లి జూలై 18 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం స్వగ్రామం నందు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నమ్ముకుని కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పకీరయ్య చంద్ర మహమ్మద్ అలీ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





ఆషాడమాసం నాలుగోవ శుక్రవారం సందర్భంగా శ్రీ శాకాంబరీ దేవి గా దుర్గమ్మ దర్శనం ఓం శ్రీ శాకాంబరీ దేవి నమః శ్రీ కనక దుర్గాదేవి ఆలయం బద్వేల్

# పేరుకే మహా ప్యాలెస్‌లా బస్టాండ్

**బస్టాండులో త్రాగునీటి కష్టాలు**

**మూడు నెలలుగా మూత పడ్డ బస్టాండ్ వాటర్ ప్లాంటు**

**త్రాగునీటి కోసం పడిగాపులు కాస్తున్న ఆర్టీసీ కార్మికులు**

**పట్టించుకోని డిపో ఉన్నతాధికారులు**

పులివెందుల,జూలై 18 ,ప్రభాత వార్త:

పేరుకు మాత్రం మహా రాజా ప్యాలెస్ లా ఆర్టీసీ బస్టాండ్ ఉంది.కానీ త్రాగ డానికి గుక్కెడు నీటి కోసం అష్ట కష్టాలు పడాల్సిందే. ఆ బస్టాండ్ ఎక్కడో కాదు మన పులివెందులలో నూతనంగా నిర్మించిన బస్ స్టాండే. వివిధ ప్రదేశాలకు ప్రయాణించడానికి బస్టాండ్ కి వచ్చే బీద బిక్కు ప్రయాణికులకు తాగునీరు లేక తీవ్రఇబ్బందులు పడుతు న్నారు. ప్రయాణికుల సంగతి వదిలేస్తే డిపో నందు పనిచేసే కార్మికులకు కూడా తాగునీరు లేక పడికాపులు కాయల్సి వస్తోంది. గ్యారేజ్ నందు ఉన్న వాటర్ ప్లాంట్ రిపేర్లు వచ్చి గత మూడు నెలలుగా మూతపడింది. కానీ వాటర్ ప్లాంట్ ను ఉన్నతాధికారులు మరమ్మత్తులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారు. సుదూర ప్రాంతాలకి వెళ్లి డ్యూటీ చేసి వచ్చి కనీసం గొంతు తడుపుకుందాం అని నీళ్లు తాగుదామన్నా నీళ్లు లేక ఆర్టీసీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్యారేజ్ లో పనిచేసే కార్మిక ఉద్యోగులు కూడా త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే కార్మికులు నీటి సమస్యపై డిపో ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్నట్లు తెలిసింది. అయినా మరమ్మతులు చేపించడానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఏమి చేయాలో దిక్కు తెలియని పరిస్థితిలో కార్మికులు ఉన్నారు. అధికారులు మాత్రం వారి కోసం క్యానులలో నీళ్లు తెచ్చుకుని పెట్టుకుని కాలయాపన చేస్తున్నారని సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి త్రాగునీరు కార్మికులకు మరియు ప్రజలకు అందు బాటులోకి వచ్చేలా చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మహా ప్యాలెస్ లా ఉన్న పులివెందుల బస్టాండ్

## విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



చిన్నమండెం జూలై 18 ప్రబాత వార్త:

ఈ నెల 20 వ తేదీన అనగా ఆదివారం రోజు చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండు గ సందర్భంగా ..రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. ఇచ్చే ..విందు.. కార్యక్రమం కోసం స్థలమును శుక్రవారం పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వంటలు చేసేందుకు మరియు వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. విందు కార్యక్రమంలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని మంత్రి కోరారు.

## గోల్డెన్ వ్యాలీ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు ఉచిత ప్రవేశం

**గోల్డెన్ అఫర్ ఇన్ గోల్డెన్ వ్యాలీ .. కళాశాల కరస్పాండెంట్ ఎన్.వి.రమణారెడ్డి**

కురబలకోట, జులై 18 ప్రభాతవార్త



అంగళ్ళు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాల కొత్తగా ఇంజనీరింగ్ లో చేరబోయే విద్యార్థులకు గోల్డెన్ అఫర్ ఇస్తోంది. ఇతర ఏ విద్యా సంస్థలు చేయలేని సాహసోపేత నిర్ణయాన్ని ఈ కళాశాల కరస్పాండెంట్ ఎన్.వి.రమణారెడ్డి తీసుకున్నారు. "గోల్డెన్ అఫర్ ఇన్ గోల్డెన్ వ్యాలీ" పేరుతో ఇంటర్మీడియట్‌లో మెరిట్ కలిగివుండి.. ఈఏపీసెట్ లో క్వాలిఫై కలిగిన విద్యార్థులకు కళాశాలలో ఫీజు లేకుండా సీటు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ అఫర్ బి.టెక్‌తో పాటు ఎంబీఏ, ఎంటెక్, డిప్లమా విద్యార్థులకూ వర్తిస్తుందన్నారు. ఒక్కో బ్రాంచికి పదిమంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నామని.. అదేవిధంగా మా కళాశాలలో చేరే ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి ఉచితంగా లాప్ టాప్ అందిస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్, ప్లేస్ మెంట్ విభాగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడం సులభతరం అవుతుందన్నారు. ఎంబీఏ, ఎంటెక్ కోర్సుల్లో రాష్ట్రం లోనే ఎక్కడా లేని నూతన కోర్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ వసతి, అన్ని బస్ రూట్లలో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. గోల్డెన్ వ్యాలీలో అత్యంత ఆధునిక, ఈనాడు సాంకేతిక విద్యను శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఐఎంఎల్, ఏఐ డేటాసైన్స్, సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ కోర్సులతో పాటు డిప్లొమాలో కూడా నూతన కోర్సులైన ఏఐ ఎంఎల్, సీఎంఈ, ఈసీఈ, ఈఈఈ కోర్సులు అనుభవం, అర్హతలు కలిగిన అధ్యాపక బృందం, చక్కటి లాబొరేటరీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్, పాలిసెట్, ఐసెట్, పీజీసెట్ లలో గోల్డెన్ వ్యాలీ కౌన్సెలింగ్ కోడ్: జి.వి.ఐ. సి అని పూర్తి వివరాలు డబ్ల్యు. డబ్ల్యు. డబ్ల్యు. జీవిఐసి.ఏసి.ఇన్ వెబ్ సైట్ ద్వారా లేదా 83328697300, 8328697301, 8328697331, 8328695588, 8328695599, 8328695601, 8328695603, 8328695608, 8328695671 నంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలన్నారు.

## చెంబకూరులో పారిశుధ్య పనులు

రామసముద్రం, జులై 18 ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు గ్రామంలో శుక్రవారం డెంగు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జడ్పీహై స్కూల్ ప్రాంగణంలోని మురుగు కాలువలు ముళ్ల కంపలను తొలగించి శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జీకే చంద్ర, పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్, వార్డ్ మెంబర్ ఆది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

పీలేరు జూలై 18 ప్రభాతవార్త :



పట్టుబడిన వాహనం, ఎర్రచందనం, దొంగలతో ఫ్లయింగ్ స్క్వాడ్

మారుతి సుజుకి వాహనంతో సహా 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పీలేరు అటవీ శాఖ డివిజనల్ సంచార దళ నిఘా విభాగం డీఎఫ్ఓ గురు ప్రభాకర్ తెలిపారు. పీలేరు అటవీ శాఖ డివిజనల్ సంచార దళ నిఘా విభాగం కార్యాలయానికి అందిన రహస్య సమాచారం మేరకు శుక్రవారం వేకువ జామున చిత్తూరు జిల్లా, కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. ఈ తనఖీలో 13 ఎర్రచందనం దుంగలను ఆక్రమముగా తరలిస్తున్న మారుతి సుజుకి కారును స్వాధీనం చేసుకుని, తమిళనాడు రాష్ట్రం, కర్పవకుచ్చి జిల్లా, కళువరాయ్ మలై ప్రదేశానికి చెందిన ఏరిమలై, సెంథిల్, అన్ బలగన్, రామన్, అన్నాదొరై, కుప్పస్వామి, మణి అనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలు శేషాచలం ఆటవీ ప్రాంతం నుండి తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ వాహనంతో సహా రూ.20,00,000లు ఉంటుందని తెలియజేశారు. ఈ దాడిలో తనతోపాటు ఫారెస్ట్ రేంజ్ అధికారి యస్. చంద్రశేఖర్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి కె. ప్రకాష్ కుమార్, ఫారెస్ట్ బీటు అధికారులు కె. ప్రతాప్, పి రెడ్డి ప్రసాద్, నందీశ్వరయ్య, ప్రొటెక్షన దాచర్ల పాల్గొన్నారు.

## గంగ రిజర్వాయర్‌కు చేరిన కృష్ణా జలాలు

దువ్వూరు, జూలై 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగు గంగ రిజర్వాయర్-1కి శుక్రవారం కృష్ణా జలాలు చేరాయి. శ్రీశైలం పూర్తిగా నిండిపోవడంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కృష్ణా జలాలను వెలుగోడు ప్రాజెక్టుకు తరలించారు. వెలిగోడు ప్రాజెక్టు నుండి తెలుగుగంగ ప్రధాన కాలువకు నీరు విడుదల చేయడంతో ఆ నీరు ఆళ్లగడ్డ, చాగలమర్రి మీదుగా తెలుగుగంగ రిజర్వాయర్-1కి చేరాయి. సుమారు 3 అడుగుల లోతున నీరు వస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ ఏడాది తెలుగుగంగకు నెల రోజులు ముందుగానే నీరు రావడంతో ఆ ప్రాంత రైతులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బోర్లలో నీటి మట్టం అడుగింటిపోవడంతో రైతులు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం తెలుగుగంగ రిజర్వాయర్‌కు నీరు రావడంతో నీటి మట్టం పెరుగుతుందని పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు తెలిపారు.

## వేరుశనగ పంటకు ప్రాణం పోసిన వర్షం

**జిల్లా వ్యాప్తంగా వర్షాలు... కంభంవారిపల్లె, పీలేరు, సుండపల్లిలో భారీ వర్షం**



అన్నమయ్య జిల్లాలో సాగు చేసిన వేరుశనగ పంట

రాజంపేట,జూలై 18 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో వర్షాధార పంట వేరుశనగకు ప్రాణం వచ్చింది. జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి వర్షం పడటంతో వేరుశనగ రైతులకు ఊరట లభించింది. పది రోజులు ముందుగా నైరుతి రుతుపవనాలు జిల్లాలోకి ప్రవేశించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున వేరుశనగ పంటను సాగు చేశారు. సకాలంలో వర్షాలు పడడంతో పంట సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. పంట సాగు చేసిన తర్వాత నైరుతి రుతుపవనాలు విస్తరించలేదు. మందకొడిగా మారాయి. ఫలితంగా వేరుశన రైతులు దిగాలు పడ్డారు. దీనికి తోడు ఎండ కూడా పెరిగింది. వర్షపాతం తగ్గిపోయింది. వేరుశనగ పంట సాగు చేసిన రైతులు దిగాలు పడ్డారు. విత్తనాలు వేసిన రైతులు పలుచోట్ల వదిలివేశారు. ఈ పరిస్థితుల్లో తాజాగా పడిన వర్షం వేరుశనగ రైతుకు ప్రాణం లేచి వచ్చేలా చేసింది. ఈనెల 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో వేరుశనగ రైతులు ఆశాభావంతో ఉన్నారు. జిల్లాలో తంబళ్లపల్లె, వాయల్పాడు మినహా మిగతా 28 మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా సుండుపల్లెలో 86.4, కంభంవారి పల్లెలో 85.2, పీలేరులో 66 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. అలాగే సంబేపల్లి 12.4 ,రాయచోటి 10, లక్కిరెడ్డిపల్లి 8.4, రామాపురం 13, వీరబల్లె 59, నందలూరు 67, పెరగలూరు 33.8, చిట్వేలు 24.8 రాజంపేట 19 ,పుల్లంపేట 22.8 ,ఓబులవారిపల్లె 30.6, కోడూరు 20.4, మొలకలచెరువు 8. 2, పెద్దమండెం 10.8, గుర్రంకొండ 9.4, కలికిరి 12.4, వాయల్పాడు 7.8, పి.తిమ్మసముద్రం 5.2, బి.కొత్తకోట 6, మదనపల్లె 32.6, నిమ్మనపల్లి 9.8, రామసముద్రం 12.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లాలో మొత్తం 30 మండలాలు ఉండగా జూన్ నుంచి కేవలం వీరబల్లి, సుండుపల్లె ,నందలూరు,కంభంవారిపల్లె, పీలేరు మండలాల్లో మాత్రమే ఒక మోస్తరు వర్షాలు పడ్డాయి. మిగతా మండలాల్లో లోటు వర్షపాతమే నమోదయింది. ఈ నాలుగు రోజుల్లో వర్షాలు అయితే వేరుశనగ పంట కొంతవరకైనా గట్టెక్కే అవకాశం ఉంది.

**శ్రీపతి చక్రవర్తి నుంచి నాకు**

## నా కుమారునికి న్యాయం చేయండి

**డీఎస్పీనీ కోరిన వివాహిత లావణ్య**

పులివెందుల,జూలై 18, ప్రభాత వార్త:



డిఎస్పీ ఫిర్యాదు చేస్తున్న లావణ్య

పులివెందులకి చెందిన శ్రీపతి చక్రవర్తి నుంచి నాకు నాకుమారుడికి న్యాయం చేయాలని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ కు లావణ్య అనే వివాహిత పిర్యాదు చేసింది. పిర్యాదు చేసిన అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ తిరుపతికి చెందిన కె. చంద్రశేఖర్, కె. జయశ్రీ ల కుమార్తెను అయిన కె .లావణ్య అలియాస్ రజనీ అను నాకు ఆగష్టు 15 , 2021 వ తేదీన పులివెందులకు చెందిన శ్రీపతి చిన్న బాలుడు కుమారుడు శ్రీపతి చక్రవర్తితో తిరుపతిలో వివాహం జరిగిందినీ వివాహం అనంతరము నన్ను నాన భర్త వారి తల్లిదండ్రులు పులివెందులకు తీసుకొచ్చారనీ దాదాపు 3 నెలల పాటు కాపురం అన్యోన్యంగా జరిగిందినీ ఆ తరువాత గర్భం దాల్చడము జరిగిందనీ అప్పటి నుండి నా భర్త నుండి మా అత్త మామ నుండి వేధింపులు మొదలైనాయన్నారు.

ఈ విషయం నా తల్లిదండ్రులకు తెలియపరచం జరిగిందనీ మా తల్లిదండ్రులు వచ్చి నా భర్తతో అత్తమామలతో ప్రాదేయపడి నా కూతురు జీవితాన్ని నాశనం చెయ్యద్దు అని బ్రతీ మాలి నాకు నచ్చ చెప్పి వెళ్లారు అని అప్పటి నుండి నన్ను శారీరకంగా మానసికంగా వేధించడము తీవ్ర తరం చేశారన్నారు. విధి లేని పరిస్థితిలో అర్థం చేసుకున్న నిండు గర్భిణిగా ఉన్న నన్ను తిరుపతికి తీసుకెళ్లారు అని నేను తిరుపతికి వెళ్లినప్పటి నుండి తన బంధుమిత్రుల ద్వారా బెదిరించడం మొదలు పెట్టారనీ నా బిడ్డకు జన్మనించి నప్పటి నుండి నీకు పుట్టిన కుమారుడ్ని తీసుకొస్తే చంపుతామని బెదిరించడము మొదలుపెట్టారు.

అప్పటి నుండి భయం భయంగా కాలం గడుపుతున్నాననీ నా కుమారుడు పెద్ద వాడైయి కొద్ది నాకు వేధింపులు, బెదిరింపులు ఎక్కువయ్యాయి అని తన కుమారుడికి అస్తిలో వాటా ఇవ్వవలసి వస్తుందని 2 లేక 3 సార్లు చంపడానికి రేక్కి నిర్వహించారన్నారు. ఇదే క్రమములో కొన్ని నెలల క్రితం తనకు తెలియకుండా పులివెందులకు చెందిన మరొక అమ్మాయిని వివాహం జరిగినట్టు నాకు తెలిసింది. ఈ విషయమై నేను ఎన్ని సార్లు ఫోన్ చేసినా సప్పందించలేదనీ కావున నాకు న్యాయం చేయాలని డీఎస్పీ నీ కోరనున్నారు. నా భర్త పులివెందులకు చెందిన కంట చైతన్య తండ్రి కె. రంగనాథన్, కె. పరిమిళ వాళ్ల కూతుర్ని పెళ్లి చేసుకున్నట్లు నాకు తెలిసింది. హిందూ వివాహ చట్టం నాకు విడాకులు ఇవ్వకుండా నాకు నా కుమారుడికి న్యాయం చేయకుండా మరొక వివాహం చేసుకున్న నా భర్త పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ ఆమె అవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘనపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం అని పోలీసులు తెలిపారు.

## మంత్రిని కలిసిన రాయచోటి మార్కెట్ చైర్మన్



చిన్నమండెం జూలై 18 ప్రబాత వార్త :

శుక్రవారం ఉదయం మండలంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగ్రామం బొడిరెడ్డిగారిపల్లిలో నూతనంగా రాయచోటి మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రివర్యులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్యాలవాతో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**నూతన ఛైర్మెన్ జంగాల శివరామ్**



సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :

మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేసి కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తెస్తానని నూతన కమిటీ ఛైర్మెన్ జంగాల శివరామ్‌రాయల్ తెలిపారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా నియామకమైన జంగాల శివరామ్‌ను పట్టణంలోని కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, మంత్రులు అచ్చెంనాయుడు, నాదేళ్ళ మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, పసుపులేటి హరిప్రసాద్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, గంగారపు రాందాస్‌చౌదరీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, బిజెపి, జనసేన, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ బాటలో నడిచి మార్కెట్‌యార్డును అభివృద్ధి వైపు తీసుకెలుతానన్నారు. రైతుల సంక్షేమానికి అన్ని విధాల కృషిచేస్తానన్నారు. రాష్ట్రంలోనే టమోటా మార్కెట్‌యార్డుకు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని మార్కెట్‌యార్డును ప్రక్షాళన చేసి రైతు పక్షాన నిలబడి రైతులకు ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.

## కడపను ది బెస్ట్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాం..

కడప కార్పొరేషన్,జులై 18 ప్రభాతవార్త:

వైసిపి కార్పొరేటర్ లు పని చేయటం మానేసి సొంత పనులు చక్క పెట్టుకుంటున్నారని, క్లాప్ ఆటోలను 100 నుంచి 70 కి తగ్గించారని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి విమర్శించారు. అడ్డంకులను ఛేదించుకుని ముందుకు వెళుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులలో కడప నగరపాలక సంస్థ రాష్ట్రంలో 3, జాతీయస్థాయిలో 31 వ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా ఈ ర్యాంకులను సాధించామన్నారు. శుక్రవారం విలేకరులతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రంలో 6 ర్యాంకును జాతీయస్థాయిలో 58వ ర్యాంక్ లు ఉండేవని.. టిడిపి అధికారంలోకి వచ్చాక నేను ఎమ్మెల్యే అయ్యాక 3 ర్యాంక్ సాధించామన్నారు. రాబోయే రోజుల్లో బెస్ట్ కడప, బెస్ట్ కార్పొరేషన్ స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఐటీసీ కంపెనీతో ఎం ఓ యు చేసుకున్నట్లు తెలిపారు. పబ్లికే హెల్త్, పారిశుద్య కార్మికులు, అధికారుల కృషి ఫలితంగా మంచి ర్యాంకులు సాధించామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం పాల్గొన్నారు.



# ఆర్భాటపు ప్రకటనలు తప్ప ప్రభుత్వ భూముల పరిరక్షణలో ప్రభుత్వ చర్యలు శూన్యం



బద్వేలు, జులై 18, ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానివి కేవలం ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమయ్యాయని, ఆచరణలో మాత్రం శూన్యమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు ఘాటుగా విమర్శించారు. శుక్రవారం గోపవరం మండలంలోని సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న 15 57 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని స్థానిక బద్వేల్ నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు., వేలాది ఎకరాలు ఫ్రీ హోల్డ్ భూములు అక్రమ ఆన్లైన్ చేయించుకున్నారని విమర్శలు గుప్పిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకుని గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తానని మాయ మాటలు చెప్పి నేటికి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా సాధించింది ఏమీలేదని వారు ఘాటుగా విమర్శించారు. బద్వేలు నియోజకవర్గంలో ఒకవైపు నిజమైన అర్హులైన పేదలకు ఎక్కడ జానెడు ఖాళీ స్థలం లేదన్నట్లుగా కొండతిప్పలమీద ఇంటి స్థలాలు కేటాయించారని, మరోవైపు 30 వేల ఎకరాల పైబడి ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని చెప్పడం రెవిన్యూ అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో అందరికీ అర్థం అవుతున్నదని వారు విమర్శించారు. బద్వేల్ పట్టణంలోని అర్హులైన వారందరికీ సర్వేనెంబర్ 15 57 లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే బినామీ భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్ రాజు ,జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు బాబు, విజయరావు, చంగల్ రాయుడు, నారాయణ, జయరామరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# సచివాలయంను ఆకస్మిక తనిఖీ



సిద్ధవటం జూలై 18 ప్రభాతవార్త ః

మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయాన్ని డివిజనల్, లెవెల్ డెవలప్మెంట్ అధికారి మైథిలి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు రికార్డులు పరిశీలించి ఇంటి పన్నులు, గృహ నిర్వాహకులు చెల్లింపు చేపట్టే విధంగా చూడాలని ఆమె తెలిపారు ఈ సందర్భంగా డిఎల్డిఓ, మైథిలి మాట్లాడుతూ గ్రామన్ని హరిత రాయబారాలు చేత ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో, పలు రహదారిలో ఉన్న అపరిశుభ్రత లేకుండా చూడాలని ఇంటి పన్నుల చెల్లింపులు పాత బకాయిలను చెల్లింపు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని జగనన్న కాలనీలో గత 15 రోజులుగా త్రాగునీరు రావడంలేదని ఫిర్యాదు చేశారని సమస్య పరిష్కారం చేయాలని సిబ్బందికి ఆదేశించామని గ్రామంలో విద్యుత్ దీపాలు, త్రాగునీరు, పారిశుద్ధం సమస్య లేకుండా చూడాలని ప్రతి నెల తప్పనిసరిగా ప్రజల ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపడతామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ కార్యదర్శులు, దాసరి రత్నరాజు, జానకి, బిల్ కలెక్టర్ సుజాత, జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ, నేత మహబూబ్ బాషా ( బాబి) చిన్నారెడ్డి, శ్రీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజన గురుకుల నిర్వహణ తీరు ఇదేనా.




తంబళ్లపల్లె జూలై 18 ప్రభాతవార్త ః

మారుమూల ప్రాంతాల నుండి వచ్చే గిరిజన విద్యార్థుల సౌకర్యాల తీరుపై తాసిల్దార్ శ్రీనివాసులు మండిపడ్డాడు. రాత్రి గిరిజన గురుకుల పాఠశాల ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వాహకులు నిర్లక్ష్యం, విద్యార్థులకు అరకురా సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను తాసిల్దార్ విద్యా విధానంపై విద్యార్థులకు క్లాసు నిర్వహించారు. గురుకులంలో టాయిలెట్లు సక్రమంగాపై లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల పాఠశాల సమస్యల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన మెట్ల కార్యదర్శి శ్రీనివాసరావు, గురుకుల హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని సూచించిన కమిషనర్

బద్వేలు అర్బన్, జూలై 18, ప్రభాతవార్త..

శుక్రవారం సాయంత్రం 4:00గం.ల నుండి 5:00 గం.ల మధ్యలో జరిగిన డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు మౌలిక సదుపాయాలకు సంబంధించి 34 సమస్యలు కమీషనర్ దృష్టికి తేవడం జరిగిందనీ వాటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని సెక్షన్ హెడ్ లను కమీషనర్ ఆదేశించారు .తిరిగి వచ్చేవారం జరిగే డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమం లోపు ఈరోజు వచ్చిన సమస్యలు సాధ్యమైనంతవరకు పరిష్కరించబడునని తెలిపారు

# జయచంద్రారెడ్డికి ఘన స్వాగతం.



తంబళ్లపల్లె జూలై 18 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం ముద్దల దొడ్డి పంచాయతీలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డికి ప్రజలనుండి అపూర్వ స్వాగతం లభించింది. శుక్రవారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జయ చంద్ర రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రజలకు కరపత్రాలు ద్వారా వివరించారు. ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ సర్వీస్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు పరిపాలన బాగుందని ప్రతి అభివృద్ధి పథకం మాకు సకాలంలో అందుతుందని చెప్పడంతో హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి. తంబళ్లపల్లె అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సీనియర్ నాయకుడు మదన్ మోహన్ రెడ్డి, మండలంలోని టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, కె ఎస్ ఎస్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న రాయవరం రోడ్డు



సుండుపల్లి, జూలై 18,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కెనరా బ్యాంకు దగ్గర రాయవరం రోడ్డు వర్షం వచ్చిందంటే చెరువును తలపిస్తూ పాదచారులు, వాహనదారులకు చాలా ఇబ్బంది కలిగిస్తుందని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్తాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి తోడు డ్రైనేజీ నీరు అందులో కలుషితమై ప్రజలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ విషయంపైన గత సంవత్సర కాలము నుండి ఉన్నత అధికారులకు స్థానిక నాయకులకు తెలియచేసిన నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారన్నారు. ఈ విషయం పై అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పూర్తి పరిష్కారం చేయవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



రామాపురం, జూలై 18 ప్రభాతవార్త ః

మండలం నల్లగుట్టపల్లె కు చెందిన సూరం వెంకట సుబ్బారెడ్డి మామ మల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కడప లో విశ్రాంతి పొందుచున్నారు. శుక్రవారం కడప లో మల్ రెడ్డి ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తితులనడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్య వంతుడవ్వాలని ఆకాంక్షించారు.

# డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్సై




రామసముద్రం జూలై 18 ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం ఎస్సై రమేశ్ బాబు తమ సిబ్బంది తో డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగుతూ వాహనం నడుపుతున్న ఒక్కరికి రూ. 10,000 జరిమానాతో పాటు కేసు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని ఎస్సై డి. రమేష్ బాబు వాహనదారులను హెచ్చరించారు. అలాగే సరైన పత్రాలు లేని 30వాహనాలకు జరిమానా విధించారు.వాహనాలు తనిఖీ లో పాల్గొన్నా ఎస్సై రమేష్ బాబు, కానిస్టేబుల్స్ శ్రీరాములు,శ్రీనివాసులు భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో కాంక్రీట్ కూలి మృతి..

సుండుపల్లె, జులై 18, ప్రభాతవార్త:

విద్యుత్ షాక్తో చందు(19) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలోని అగ్రహారంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అగ్రహారం నుండి ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లే రహదారిలో పఠాన్ సైపుల్లా ఖాన్ కొత్త ఇంటిని నిర్మిస్తూ ఉండగా రాయచోటి ఏజీ గార్డెన్స్ కాలనీకి చెందిన చందు ఇంటికి కాంక్రీట్ మిక్సింగ్ మోల్డింగ్ పనికి వచ్చి లిఫ్ట్ కు కట్టెలు కట్టే సమయంలో తడితో ఉండే తాడు కట్టే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న 11 కెవి కరెంట్ వైర్లు తగిలి మిద్దె పైనుండి కింద పడ్డాడు. కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ఐచర్ వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ పరిశీలించి అప్పటికే చందు చనిపోయినట్లు నిర్ధారించారు. తన తండ్రి జగన్నాథం ఫిర్యాదు మేరకు జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఇచ్చిన మాట ప్రకారం నీటిని విడుదల

వేంపల్లి: జూలై 18 (ప్రభాత వార్త):



నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ లో మోటార్లు ఆన్ చేసి హంద్రీనీవా ద్వారా రాయలసీమ కు కృష్ణా నీటిని రైతులతో కలిసి విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎత్తిపోతల వద్ద రైతులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం జలహారతి ఇచ్చారని గిరిజనకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1978 నుంచి ప్రజల కోసం నిలబడిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని నాయకులు అటు మారిపోయారు కానీ ఇటు మారలేదని ఇటు వైపు పేరు ఒక్కటే ఆ పేరే నారా చంద్రబాబు నాయుడు.17 క్లైమోర్ మైన్ల తో కొట్టినా షర్టు సరి చేసుకుని ధైర్యంగా నిలబడిన ధైర్యశాలి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవాకు నీటిని విడుదల చేసి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఏడాదిలో ఒక ప్రాజెక్ట్ కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేశారని, వంద రోజుల్లో లక్ష్యాన్ని పెట్టుకుని హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, 2 ప్రాజెక్టు పనులు చేసి నిరూపించి చెప్పిన విధంగా నీరు విడుదల చేశారని, రైతులకు అండగా నిలవటానికి నాడు వ్యవసాయ యాంత్రీకరణ పథకం పెట్టి సబ్సిడీ పై యంత్రాలు, రైతు రథం పేరిట ట్రాక్టర్లు అందించిన చరిత్ర చంద్రబాబుదని ఇప్పుడు టెక్నాలజీ ద్వారా వ్యవసాయంలో డ్రోన్ సేవలు వినియోగించు కోవటానికి రైతులకు సహాయ పడుతున్నారని, కూటమి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది అని అన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరం

వేంపల్లె జులై 18(ప్రభాత వార్త):

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈనెల 20, ఆదివారం ఉదయం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో కీళ్లు, ఎముకలు, నరాలు, ఊపిరి తిత్తులు, చెవి, ముక్కు, టైఫాయిడ్, మలేరియా స్త్రీ సంబంధిత వ్యాధులు, యూరాలజీ తదితర సంబంధిత ఆరోగ్య సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మరిన్ని వివరాలకు 9494577620, 9502485242 నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

# చదువుతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలి



గాలివీడు, జులై 18(ప్రభాతవార్త):

విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ కూడా అలవరచుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలతో పాటు నూలివీడులోని ఎస్సీ వసతిగృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని దానిని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో ఉండి చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులను చదివి వివిధ రకాల ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. మీ తల్లి దండ్రులు మీ భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని వారి కష్టాన్ని ఒమ్ము చేయకుండా వారి ఆశలను నెరవేర్చాలని తెలిపారు. మీరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటే మీ కుటుంబంతో పాటు సమాజం కూడా మిమ్మల్ని గౌరవిస్తుందని తెలిపారు. అనంతరం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలను అందజేయాలని వార్డన్లకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వారిని చూసుకోవాలని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు రవిబాబు, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి యూరియా కేటాయింపు

దువ్వూరు, జూలై 18, ప్రభాతవార్త:



దువ్వూరు మండలానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 160టన్నుల యూరియా దశలవారీగా కేటాయించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని జిల్లెల్ల, గుడిపాడు, దువ్వూరు రైతు సేవా కేంద్రాలకు 60 టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఒక రైతు సేవా కేంద్రానికి 20 టన్నుల యూరియా రావడంతో వచ్చిన వెంటనే రైతు సేవాకేంద్రాలలో పనిచేసే సిబ్బంది పంపిణీ చేశారన్నారు. దువ్వూరులో దగ్గరుండి రైతులకు యూరియాను అందజేశారు. 2వ విడత నీలాపురం, దువ్వూరు-2, ఇడమడక రైతు సేవా కేంద్రాలకు 40టన్నుల యూరియా సోమవారం వస్తుందన్నారు. అలాగే 3వ విడత చిన్న సింగనపల్లె, చింతకుంట, అన్నపుసాత్ర పల్లె రైతు సేవా కేంద్రాలకు 60 టన్నులు యూరియా వస్తుందన్నారు. యూరియాకు ఎటువంటి డిమాండ్ లేదని ప్రస్తుతం 160 టన్నుల యూరియా అందుబాటులో ఉందని దీంతో రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాడుకోవచ్చని అన్నారు. అవసరం అయిన వారు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలన్నారు.

# అన్ని కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫోటో ఉండాలి

వేంపల్లె జూలై 18 :(ప్రభాత వార్త)



అన్ని కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటో కూడా ఉండాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. గండిక్షేత్రం లోని కార్యాలయం నందు డిప్యూటీ సీఎం ఫోటో లేకపోవడంతో ఆయన రెండు రోజుల క్రితం గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య , ఆలయ పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణ తేజల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం ఫోటో కూడా గోడకు తగిలించాలని తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించడంతో శుక్రవారం జనసేన నాయకులు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో గండిక్షేత్రం లోని కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోను స్వయంగా దాసరి రవిశంకర్ గోడకు తగిలించారు. దీంతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబుబ్ బాష , వెంకట రమణ , లక్ష్మి నారాయణ, రమణయ్య , రామాంజనేయులు, లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో భారీ వర్షం... జలమయమైన బస్టాండ్

పీలేరు జూలై 18 ప్రభాతవార్త:

రెండు రోజుల పాటు భారీ వర్షం కురిసింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద మరుగునీటి కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వర్షపునీరు మొత్తం బస్టాండ్ ప్రాంగణాన్ని ముంచెత్తింది. బస్టాండ్ ఆవరణంలో నీరు ప్రవహించి బస్టాండ్ లోని దుకాణాలు, హోటల్లోకి సైతం వర్షపునీరు వెళ్లింది. ప్రయాణీకులు కనీసం నిలుచుకునేందుకు కూడా చోటు లేకుండాపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ నుంచి డ్రైనేజ్ వ్యవస్థ శాశ్విత ప్రాతిపదికన పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# నీట్‌కు ఎంపికైన గుడిపాడు విద్యార్థి

దువ్వూరు, జూలై 18, ప్రభాతవార్త:

మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన శంకరాచార్య హైస్కూల్ పూర్వ విద్యార్థి వరికూటి శ్రీకాంత్ రెడ్డి మహారాష్ట్రలోని నాగపూర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)కు ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగిన జేఈఈ మెయిన్స్ లో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన కారణంగా విద్యార్థి మహారాష్ట్రలోని అత్యంత ప్రతిష్టాత్మక నాగపూర్ నీట్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్య కోసం ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి ఈసీఈ బ్రాంచ్‌కు ఎన్నిక అయ్యాడు. గుడిపాడు గ్రామానికి చెంది రైతు కుటుంబానికి చెందినటువంటి విద్యార్థి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.



# సుపరి పాలనలో తొలి అడుగు



పెండ్లిమర్రి, జులై 18, ప్రభాతవార్త

సుపరిపాలనే ధ్యేయంగా """ఇంటింటికి తొలి అడుగు""" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పగడాల పల్లిలో పర్యటించారు.. ఈ సందర్భంగా చర్లోపల్లి సర్పంచ్ ఎస్.పి.జీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని , ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో కొన్ని నెరవేరాయి ఇంకొన్ని త్వరలో నెరవేర బోతున్నాయి అని చెప్పటానికి సందేహం లేదని,, కూటమి ప్రభుత్వ పాలనలో పెన్షన్లు ,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రేషన్ కార్డులు, టిడ్కో ఇల్లు మొదలగునవి. తాము చేసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జగన్ చేసిన విధ్వంస పాలన గురించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలా గాడిలో పెట్టాలో అనే ఆలోచనపై చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారని. ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని ఆయన చక్కగా వివరించారు ముఖ్యంగా అక్కడికి తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలతో మమేకమై అక్కడున్న అధికారులతో సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలను ఆప్యాయతతో పలకరించాలని మీ భాగస్వామ్యం సుపరిపాలన సాగించే ప్రభుత్వానికి ఎంతో అవసరమని తద్వారా ప్రజలకు ప్రభుత్వాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ అనురాధ, ఉపాధి ఏపీఓ ఓబులమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సీఐ చల్లనిదొర పోలీస్ సిబ్బంది, మండలానికి చెంది న నాయకుల కిషోర్‌రెడ్డి, అన్నమయ్య, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# రక్తదాన వారోత్సవాలు

కడప జూలై 18: ప్రభాతవార్త

పట్టణంలోని కడప ఐటిఐ సర్కిల్ బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నెహ్రూ కేంద్ర యూత్ హాస్టల్ నందు కడప జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థలు మరియు ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టెప్ సీఈవో సాయి గ్రేస్,పైడి కాల్వ విజయ్ కుమార్ ఖూన్ కా రిష్తా ఛైర్మన్ యం.తారీఖ అలీ పాల్గొన్నారు..అతిథులు సాయి గ్రేస్ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ఐక్యమతంతో కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని తెలియజేశారు. ఖూన్ కా రిష్తా ఛైర్మన్ యం.తారీఖ అలీ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవకులు వారం రోజులు పాటు నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో ఇప్పటివరకు 315 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషకరం అలాగే ఐకమత్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని కొనియాడారు అలాగే స్వచ్ఛంద సేవా ప్రతినిధులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జూటూరు విజయ్ కుమార్, వి.శివశంకర్,పట్టుపోగుల సుబ్బారావు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పబ్లిక్ ప్రకటన

తేదీ:17.07.2025

అన్నమయ్య జిల్లా, కె.వి పల్లి మండలం, జిల్లెళ్ళమంద గ్రామము మజరా బసన్నగారిపల్లె నందు వెలసి యుండు శ్రీ నాగార్యమ్మ అమ్మవారు దేవస్థానము దేవదాయశాఖ నందు రిజిష్టరు చేయుటకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజుల లోపల శ్రీ యుతులు జిల్లా దేవాదాయశాఖ అధికారి అన్నమయ్య జిల్లా వారికి తెలపవలసినదిగా దేవస్థానము నిర్వాహకులు కోరుచున్నారు.

ఇట్లు : దేవాలయ కమిటీ


## మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.4075/2024/A1 తేది: 18.07.2025

**బహిరంగ వేలము ప్రకటన**

మదనపల్లె పురపాలక సంఘమునకు చెందిన దినసరి మార్కెటు, వారపు సంత మరియు టౌన్ హాలులకు వరకు ఆశీలు వసూలు చేసుకొనె హక్కు ది: 25.07.2025వ తేది ఉదయం గం॥11.00లకు మున్సిపల్ కార్యాలయము నందు కమిషనరు గారిచే కాని లేదా వారి అనుమతి పొందిన ఇతర అధికారుల చేగాని బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు దిగువ షరతులకు లోబడి బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ. నెం. | | సాల్వెన్సీ సర్టిఫికేట్ | పాట కాలమందు చెల్లించవలసిన డిపాజిట్ రూ(డి.డి.లు మాత్రమే) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | వారపు సంత | రూ.40,00,000/- | రూ.10,00,000/- |
| 2 | దినసరి కూరగాయల మార్కెట్ | రూ.50,00,000/- | రూ.20,00,000/- |
| 3 | ప్రైవేట్ బస్టాండు | రూ.1,00,000/- | రూ.30,000/- |
| 4 | టౌన్ హాల్ | రూ.1,00,000/- | రూ.50,000/- |

షరతులు :

1. జిల్లా గెజిట్ నెం: 01/2025 తేది:13.02.2025 నందు షరతులకు లోబడి పాటలో పాల్గొన వలెను.
2. పాట పాడుటకు ముందుగ గెజిట్‌ను పూర్తిగ చదువుకొని పాటలో పాల్గొనవలెను.
3. పాటదారుని పేరు న మునిసిపాలిటి కి ఏ విధమైన బకాయిలు వుండరాదు, అట్టి వారు అనర్హులు.
4. బహిరంగ వేలము పాట సోమ్ము పై 18%GST ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము తప్పని సరిగ చెల్లించవలెను.
5. పాట ఖాయ పరచిన వెంటనే బహిరంగ వేలము యొక్క లీజుకు సంబంధించి అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించి దాఖలు చేయవలెను. రిజిస్ట్రేషన్ చార్జీలు పూర్తిగా పాట దారులు చెల్లించు కొనవలెను.
6. పాటఖాయ పరచిన 7 దినములు లోగ 3 నెలసరి కిస్తులు ముందుగ అడ్వాన్స్ గా చెల్లించి, మిగిలిన నెలలు కిస్తులు కు పోస్ట్ డేట్ చెక్కులు ఇవ్వవలెను. సదరు చెక్కులు పాట ఆమోదించిన నెల నుండి డిశంబరు 2025 వరకు నెలకొక్కటి చొప్పున పురపాలక సంఘ నిధులకు నిర్ణయించిన గడువు తేదీన జమ చేసుకొనబడును.
7. ప్రతి నెల నెలసరి కిస్తు ఆ నెల 5వ తేది లోగ చెల్లించవలెను, నిర్ణీత సమయం దాటిన నాటికి నెలకి 2.5% శాతము అపరాధ రుసుము చెల్లించవలెను.
8. పాట రద్దు పరుచుటకు గాని వాయిదా వేయుటకు పూర్తిగా అధికారము కౌన్సిలు వారికి కలవు.
9. మిగిలిన షరతులు కార్యాలయము పని చేయు సమయములో రెవెన్యూ విభాగము తెలుకొనవచ్చును.

కమిషనరు
మదనపల్లె పురపాలక సంఘము

# జిల్లా సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా

రాజంపేట, జూలై 18 ప్రభాతవార్త

ఆగస్టు 10 నుండి 12 తేదీ వరకు మదనపల్లిలో జరిగే జిల్లా మహాసభలు, ఆగస్టు 20 తేది నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, జిల్లా సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా జరుగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. వరం రాజంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడం తగదన్నారు. ప్రభుత్వ భూములను కార్పొరేట్లకు దోచిపెట్టడమే ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు.అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు 10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహాసభల లో ఇదే ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తు పోరాటాల నిర్వహించేందుకు సన్నాహాలను మదనపల్లిలో జరగబోయే అన్నమయ్య జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయన్నారు. జిల్లాలో ఖనిజ నిక్షేపాలు, సహజ సంపద, హార్టికల్చర్ పంటలు పుష్కలంగా ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం ఏమాత్రానికి ఈ జిల్లా నోచుకోలేదన్నారు. జిల్లాలో ఎర్రచందనం, బరైటీస్ నిక్షేపాలు పుష్కలంగా ఉన్న వాటి ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. హార్టికల్చర్ పంటల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే ఈ జిల్లాలో ఉన్నటువంటి త్రాగునీటి సాగునీటి ప్రాజెక్టుల సత్వరమే పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి చూపించడం లేదని అన్నారు. వెలిగల్లు, జురికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలువలు నిర్మాణం జరగక రైతులకు నీరు అందడం లేదన్నారు. నందలూరు ఆల్విన్ పరిశ్రమ, రైల్వే లోకో షెడ్ ,రైల్వే కోడూరు అప్పా జ్యూస్ ఫ్యాక్టరీ, సిటిఎం స్పిన్నింగ్ మిల్ ,పీలేరు నూనె విత్తుల కర్మాగారం, సహకార రంగాల లో ఉన్నటువంటి పాల కేంద్రాలు లాంటి పరిశ్రమలు జిల్లాలో మూతపడినా వాటి ప్రత్యామ్నాయ పరిశ్రమలు ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు.కడప బెంగళూరు రైల్వే లైను గత ప్రభుత్వాలు ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరిగితే దానిని వద్దని ముదిగుబ్బ మీదగా అలైన్మెంట్ మార్చడం చాలా దారుణమని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కడప బెంగళూరు రైల్వే లైను పాత అలైన్మెంట్ లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయచోటి పీలేరు మదనపల్లె ప్రాంతాలు మీదుగా రైళ్ల రాకపోకలు జరగడం వలన ఈ ప్రాంతాల రైతులు తమ పంటలను ఎగుమతి చేసుకోవడానికి, సాఫ్ట్వేర్ రంగం ఉన్నటువంటి యువత బెంగళూరుకు సులభ ప్రయాణం చేయడానికి ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. సమావేశంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి. మహేష్, నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరయ్య

# టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు మారాలి

## హెచ్‌పిఈ సంస్థ హెచ్ఆర్ జగదీష్

మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు ప్రస్తుత టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు మారాలని హెచ్‌పిఈ సంస్థ హెచ్ఆర్ జగదీష్ తెలిపారు. శుక్రవారం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ ప్రిపరేషన్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులు మాక్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిష్కర్షన్స్ నిర్వహించి ప్రస్తుత జాబ్‌మార్కెట్ పరిస్థితులు, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అనుసరించాల్సిన పరిస్తితుల గురించి వివరించారు. ప్రతిభ, ప్రొఫిషలిజం, కమ్యూనికేషన్స్ సిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు విజయానికి ఇలాంటి ప్రిపరేషన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కళాశాల డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్.భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

# నిందితులను కఠినంగా శిక్షించాలి

## ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ఇంచార్జ్ ఇర్ఫాన్

ప్రొద్దుటూరు జూలై 18 ప్రభాతవార్త





జమ్మలమడుగు నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతమైన గండికోటలో జరిగిన వైష్ణవి అనే విద్యార్థిని హత్యోదంతంలో నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్/ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాషా కోరారు. ఈ ఘటనపై శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. సోమవారం స్నేహితుడు లోకేష్ తో కలిసి గండికోటకు వెళ్ళిన మైనర్ బాలిక పసుపులేటి వైష్ణవి హత్య గావింపబడటం, హత్య గావింపబడ్డ విషయం మంగళవారం ఉదయం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ సంఘటన బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి, వైష్ణవి ఆత్మకు శాంతి కలిగేలా న్యాయం చేస్తూ ఇంతటి అఘాయిత్యానికి పాల్పడ్డ నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా రానున్న రోజులలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శిక్షలు అమలు చేయాలని కోరారు.

# నిధులు మంజూరు చేయాలి

## బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునిత్



ఏఒకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :

విద్యాహక్కు చట్టం పథకం కింద చేరిన విద్యార్థులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని బహుజన యుసేన అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏఒకు బహుజన యువసేన ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా పునిత్ మాట్లాడుతూ 2009లో 6 నుండి14 సంవత్సరాల పిల్లల వారికి ఆర్థిక పరిస్థితుల వల్ల గాని, ఇతర ఎలాంటి కారణాల వల్ల అయినా విద్యకు దూరం కారాదన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ స్కీమ్ ద్వారా స్కూల్‌లో చేరిన విద్యార్థులకు 2024-25సంబంధించిన ఫీజులు ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు తల్లిదండ్రుల వద్ద బలవంతంగా రూ.30వేల నుంచి 50వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఫీజులు చెల్లించని వారికి సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. విద్యాహక్కు ప్రవేశాలు అపహాసం అవుతున్నాయన్నారు. జిల్లాలోని విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యాహక్కు చట్టం ఫీజులను చెల్లించే విధంగా సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలానిబాష, శశికుమార్, వినయ్, పూర్ణ, శ్రీనివాసులు, బాలక్రిష్ణ, వేణుగోపాల్, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలోనే అభివృద్ధి..



కడప కార్పొరేషన్ జూలై 18 ప్రభాతవార్త:

కడప అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం సహకరించలేదని కడప నగర మేయర్ కె.సురేష్ బాబు , మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి లు విమర్శించారు. శుక్రవారం కడపలో 15 ఫైనాన్స్ నిధులతో చేపట్టి పనుల భూమి పూజ కార్యక్రమం 1వ డివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య, వైసిపి నాయకులు జరుగు రాజశేఖర్ రెడ్డి (బంగారు రాజా) 4 డివిజన్ ఇన్ చార్జ్ ఆర్ వి.రమణ, 7వ డివిజన్ కార్పొరేటర్ మల్లీశ్వరి, డివిజన్ ఇంచార్జ్ గంగరాజు, 28 వ డివిజన్ కార్పొరేటర్ ఆరిపుల్లాల ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్ లకు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో సరిపడా నిధులు వచ్చేవని తద్వారా జిల్లా తో పాటుగా కడప నగరం అని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట బసవరాజు, తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, యానాదయ్య , బి హెచ్.ఇలియాస్, జయ చంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సిందే రవిచంద్ర, మదన్మోహన్ రెడ్డి, గుంటి నాగేంద్ర, ఎ ఎం.కిరణ్ , దాసరి శివ, బాలకొండయ్య, పవర్ అల్తాఫ్, గౌస్ బాషా (చాక్లెట్), కేసర్ కన్స్ ట్రక్షన్ సుధాకర్ రెడ్డి, ఈటె రామచంద్రయ్య, రామ లక్ష్మణ రెడ్డి, పస్తం అంజి, సాయి దత్త, బండి ప్రసాద్, త్యాగరాజు, అలీ అక్బర్, షంషీర్, షఫీ, వినో, బాబు, బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

# పలు హాస్టల్‌ల తనిఖీ

రామాపురం, జూలై 18, ప్రభాతవార్త



మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ఎస్సీ బాలికల వసతి గృహాన్ని. కస్తూర్బా బాలికల పాఠశాల వసతి గృహాలను. ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని శుక్రవారం రామాపురం మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్ ఎంపీడీవో జాషువాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులను మెనూపకారంగా భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి కిచెన్ మరుగుదొడ్లు వసతి విద్యార్థుల గృహాలను హాజరు పట్టిక నిత్యవసర వస్తువులను వారు పరిశీలించారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తో పాటు వంటగది బాత్రూంలో పరిశీలించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో వసతి గృహాన్ని వంటగది బాత్రూము లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనితారెడ్డి. హాస్టల్ వార్డెన్ అనుపమ. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్పలత. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి పాల్గొన్నారు.

# జగన్ కుటుంబాన్ని అనదొక్కిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే

మైదుకూరు, జులై 18, ప్రభాతవార్త:



ధనపాల జగన్, జగన్ కుటుంబాన్ని రాజకీయంగా ఆర్థికంగా అనదొక్కిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అని సూటిగా ప్రశ్నించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆఫీసులో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మైదుకూరు ధనపాల జగన్ గురించి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా పదవి ఇవ్వచ్చు కదా అని మాట్లాడారు. ఇలా మాట్లాడేటప్పుడు వైయస్సార్సీపి పార్టీలో కార్యకర్తలకు పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారికి రాచమల్లు, గంగాధర్, వీర నారాయణరెడ్డి, వాసు, పార్టీ కోసం జెండా పాతిన లక్ష్మయ్య, ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఉన్నారు. వారికి ఏమాత్రం పదవులు ఆర్థికంగా సహాయం చేశావో ఎంతమందిని ఆదుకున్నావో చెప్పాలని ప్రశ్నించారు. మైదుకూరు జగన్ వారి కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బకొట్టింది నువ్వు కాదా అని మున్సిపాలిటీ ఎలక్షన్లో మైదుకూరు వ్యక్తులపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టావు గుర్తుకు లేవా రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న వ్యక్తులను నాయకులను చీల్చి చెండాడింది మీరు కాదా అన్నారు. వైయస్సార్సీపి పార్టీలో ధనపాల జగన్, రవి, రాచమల్లు, తిరుపాల్ రెడ్డి, వీరనారాయణ రెడ్డి వారిఅందరినీ అనగా తొక్కారు మరొక్కసారి విషయాలు తెలుసుకొని పెద్ద వాడిగా మేము గౌరవిస్తున్నాం గౌరవంగా మాట్లాడడం నేర్చుకోండి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ పాశం. మారుతి, తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, పాశం సుధాకర్, బ్రహ్మయ్య, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన యంపిడిఓ

చిన్నమండెం జూలై 18 ప్రభాతవార్త:



మండలంలోని మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం మండల డెవలప్మెంట్ ఆఫీసర్ రామచంద్ర మండల రెండవ విద్యాశాఖ అధికారి మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలను పర్యవేక్షించడం జరిగింది, డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో మెనూ ప్రకారం భోజనము ఉందా లేదా అని పరిశీలించి, మెనూ గురించి విద్యార్థులను అడిగి, వారితో పాటు కలసి సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట



లక్కిరెడ్డిపల్లి; జూలై 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ హయాంలోని మైనార్టీలకు పెద్దపీట వేసిందని మండల టిడిపి ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు న్యాయం జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో కేవలము ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టపెట్టేవారని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు మైనార్టీలకు మార్కెట్ యార్డ్ పదవి ఇచ్చిన పాపాన పోలేదన్నారు తెలుగుదేశ ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మైనార్టీలను గుర్తించి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఎస్ఎండి షఫీ నాయక్ కు కట్టబెట్టడం హర్షించ తగ్గ విషయం అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పదవులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు లక్కిరెడ్డిపల్లి యార్డ్ చైర్మన్ ప్రమాణస్వీకారం రోజు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ముస్తాక్ అహ్మద్ అన్వర్ భాష మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పి ధరలకే ఎరువులు విక్రయించాలి

## విజిలెన్స్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :

రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని విజిలెన్స్ ఎన్‌పోర్స్‌మెంటు అధికారులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ స్కాడ్ బృందం కళ్యాణ దుర్గం ఏడిఏ ఎల్లప్ప, తిరుపతి విజిలెన్స్ విభాగం సిఐ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి ఆధారిత పత్రాల ప్రకారం ఎరువులను విక్రయించాలని, వృదాను అరికట్టాలని, ఆధార్ కార్డు కలిగిన రైతులకు మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. ఎరువులకు సంబంధించి రైతులకు ఖచ్చితమైన బిల్లులు నందు అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు. ఎవరైనా ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. పురుగులమందులు అమ్మకాల్లో అవసరం మేరకు మాత్రమే బిల్లులు వేసి ఇవ్వాలన్నారు. ఎరువుల దుకాణాల వివరాలు, గడువు వివరాలు తప్పనిసరిగా ఎరువుల లైసెన్స్‌నందు, జిఎస్‌టి నందు ఒకే విధంగా ఉండాలన్నారు. విత్తనాలు దుకాణాల్లో బిల్లుల లేకుండా రైతులకు విక్రయించరాదన్నారు. ఈ సందర్బంగా కిసాన్ అగ్రిగోల్డ్ నందు రూ.1.14లక్షల మందులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ కుమార్‌రెడ్డి, జేడిఏ కార్యాలయ ఏఓ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ మసోత్సవము



బద్వేలు, జూలై 18, ప్రభాతవార్త

ప్రాధమిక ఆరోగ్య కేంద్రము కలసపాడులో, మరియూ KGBVS/C, పెండ్లిమర్రి లో , బాలికలు స్కూల్ మరియూ కాలేజీ యందు,టి. నరసింహారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్, ఈ నెలలో జరుగుతున్న డెంగ్యూ మసోత్సవము గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే, ప్రజల అందరి భాగస్వామ్యంతో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు, స్థానిక వైద్యాధి కారి, శ్రీమతి, సౌజన్య ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకొని మందులు వాడాలని, అన్ని వసతులు మా దగ్గరే వున్నాయని, శిలిశి, డాక్టర్స్ దగ్గరికి పోవద్దని, తెలియచేశారు, విద్యార్థులు చే జాతీయ కీటక జానీత వ్యాధులపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి, ANM"s, వెంకట లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, రామతీర్థం, MLHP, చంద్ర కళ, ఇంగ్లీష్ లెక్చరర్, బేబీ సరోజ, అకౌంటెంట్, విజయలక్ష్మి, ఉపాధ్యాయునిలు, కలసపాడు ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, కళాశాల ఉపాధ్యాయ నీయులు విద్యార్థినులు పేరెంట్స్, పాల్గొన్నారు.

# చెంబకూరులో డెంగ్యూపై అవగాహన ర్యాలీ

రామసముద్రం జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డెంగ్యూ నివారణ మహోత్సవాలు నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి జాహ్నవి, చరిత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగు నీటి కుంటలు, చెత్తని తొలగించి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నిల్వ నీటిలో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లు జాహ్నవి, చరిత, ఆశావర్కర్లు, విద్యా ర్థులు ప్రజలుపాల్గొన్నారు.

# లారీ బోల్తా డ్రైవర్ క్లీనర్ దుర్మరణం

ముద్దనూరు. జూలై 18. ప్రభాతవార్త:



కడప తాడిపత్రి ప్రధాన రహదారిలోని గంగాదేవి పల్లె గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున పైపుల లోడుతో వస్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలానికి ఎస్ ఐ మైనుద్దీన్ చేరుకొని లారీ ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో లారీలో నీ కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లాకు చెందిన డ్రైవర్ కమల్ సాహెబ్ (64) మరియు క్లీనర్ ఫక్రుద్దీన్ (45) ఇరువురు మృతదేహాలను అతి కష్టం మీద వెలికి తీసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై లారీ ఓనర్ అమీర్ ఖాన్ ఫిర్యాదు చేయగా మృతి చెందిన వారిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తంఎస్సై మైనుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 86.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు..

సుండుపల్లి, జూలై 18, ప్రభాతవార్త:

మండల పరిధిలో 86.04 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. మండల ప్రజలు గత కొన్ని రోజులుగా అధిక ఎండ తీవ్రత, ఉక్క పోతతో సతమవుతున్న సమయంలో వర్షం రావడం చాలా సంతోషంగా ఉందని మండల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో వర్షం రావడం ప్రజలకు అందరికీ ఎంతో లాభదాయకమని తెలియజేశారు

# కడప ఉక్కు కోసం డిల్లీలో ధర్నా





బద్వేలు అర్బన్ ,జూలై 18, ప్రభాతవార్త

కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని కోరుతూ కడప ఉక్కు పట్ల కేంద్రం తీరును నిరసిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపడం జరిగిందని ఆ సంఘం కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలో స్పష్టంగా చట్టబద్ధంగా రాసుకున్న కడప ఉక్కును కేంద్రం పూర్తిగా విస్మరించిందన్నారు. మోడి ప్రభుత్వం గడిచిన ఇన్ని దఫాలుగా అధికారంలోకి వచ్చినా కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదంటే మన పట్ల ఏ స్థాయిలో వివక్షత ఉందో అర్థం అవుతున్నది అన్నారు. ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలు మారుతూ శంకుస్థాపనలు చేస్తున్నారే కానీ ఉక్కు పనులు ఒక్కరు మొదలుపెట్టలేదన్నారు. రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం జాతీయ స్థాయి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, నాయకులు సురేంద్ర, పిచ్చయ, శివ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో పుస్తకాలు వితరణ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :

అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు మదనపల్లెకు చెందిన అమర్ బుక్‌స్టాల్ యాజమాన్యం పుస్తకాలను వితరణ చేశారు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమర్ బుక్‌స్టాల్స్‌తో పాటు మొలక రాఘవేంద్రరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి స్కూల్‌బ్యాగ్స్, స్టేషనరీ కిట్స్, పలకలు ఉచితంగా అందజేశారు. అనంతరం వెలుగు చిన్నారులను, వృద్ధులను పలకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ స్వీటీ, సోషల్‌వర్కర్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మెకు వైసిపి మద్దతు

ప్రొద్దుటూరు రూరల్, జూలై 18, ప్రభాతవార్త

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ధరలకు అనుగుణంగా వేతనాలు అందించాలని చేస్తున్న సమ్మెకు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ చైర్మన్లు ఖాజామోహిద్దీన్, పాతకోట బంగారు ముని రెడ్డి మద్దతు తెలిపారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు గత కొద్ది రోజులుగా చేస్తున్న సమ్మెలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మంచినీటి సరఫరా చేసే పంప్ ఆపరేటర్లు, బోర్ మెకానిక్ లు, వీధి లైట్లు వేసేవారు, డ్రైవర్లు, ప్లంబర్లు, ఫిట్టర్లు, తదితర ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది నెలకు 15000 అతి తక్కువ జీతంతో జీవిస్తున్నారని, గత 7 సంవత్సరాలుగా జీతం పెంచలేదని ఆవేదన వెలిబుచ్చారు. జీఓ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతం రూ 21000, రూ 24500 కు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 75000 రిటైర్ మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి 7 లక్షలకు పెంచాలని, దహన సంస్కారాల కు ఇచ్చే మొత్తం రూ 15 వేల నుండి రూ20 వేలకు పెంచాలని, వయో పరిమితి 62ఏళ్ళకు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 28 వ వార్డు కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# హాస్టల్ భోజనాలు పరిశీలన

పెద్దమండెం జూలై 18 ప్రభాతవార్త



మండలానికి ప్రత్యేక అధికారిగా ఎస్ కృష్ణయ్య జిల్లా సంయుక్త అధికారులు నియమించినట్లు ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు శుక్రవారం ఆయన మండలంలో పర్యటించారు కస్తూరిబా పాఠశాలలో హాస్టల్ భోజనాలు పరిశీలించారు అలాగే పెద్ద మండలం రాత్రి యొక్క ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు అక్కడ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు అనంతరం ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులతో వాటి భోజనమును కృష్ణయ్య ఎంపీడవో శ్రీధర్ లు భోజనం చేశారు నాణ్యతను పరిశీలించారు అనంతరం మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని కార్యదర్శుల సమావేశంలో అన్నారు అభివృద్ధితోపాటు పిఫోర్ విధానాన్ని అమలు చేయాలని దిశా నిర్దేశం చేశారు . ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని వారికి అవగాహన కల్పించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలను వివరించాలన్నారు మండల అధికారులు గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఎందుకు ప్రత్యేకంగా హనుమంతు కృషి చేస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వేరుశనగతో అనుసంధాన పంటల సాగు లాభదాయకం

సుండుపల్లి, జులై 18, ప్రభాతవార్త :

మండలం లో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట మోహన్ ఈ రోజు క్షేత్ర స్థాయిలో పొలాలు విజిట్స్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన పంట వేరుశనగతో పాటు అనుసంధాన పంటలు కంది, ఆముదం, అలసంద, అనప, జొన్న, గోకకు మొదలైన పంటలు సాగుచేయడం వల్ల రైతుకు మంచి ఆదాయంతో పాటు, 365 రోజులు భూమి పచ్చగా ఉండి మంచి పోషకాలుతో భూమిలో సేంద్రియ కార్బనం ఏర్పడుతుంది అని తెలియచేశారు,ఈ విదంగా ప్రతి రైతు దగ్గర వేసే విదంగా ఎన్‌పిఎం షాప్‌లో వేరుశనగ కిట్స్ తాయారు చేయించి రైతులకు అందుబాటులో ఉంటాయని తెలియచేశారు. అనంతరం క్రింది స్థాయి సిబ్బంది తో మండలం ప్రోగ్రెస్ గురించి రివ్యు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం వెంకట మోహన్, ఎన్ఎఫ్ఏ రమణ నాయక్, మండలం ఇంచార్జి వై. రాము,డిజిటల్ రమేష్, యూనిట్ ఇంచార్జిలు, రాం మోహన్, వెంకటయ్య హాజరుకావడం జరిగింది.



# విభిన్న ప్రతిభావంతుల ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎడ్యుకేషన్ జూలై 18 ప్రభాతవార్త :

2025,26 విద్యా సంవత్సరానికి గాను, జిల్లాలోని పాఠశాలలు మరియు కళాశాలలలో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన (దివ్యాంగులు) విద్యార్థుల నుండి జాతీయ ప్రీమెట్రిక్ (9వ, 10వ తరగతులు) మరియు పోస్ట్ మెట్రిక్ (ఇంటర్ మరియు అంతకుపైన చదివే విద్యార్థులు) ఉపకార వేతనాల దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. అర్హత గల విద్యార్థులు https://scholarships.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు.అర్హులైన విద్యార్థులు సంబంధిత దరఖాస్తులను నిర్ణీత గడువులోగా దాఖలు చేయవలెను. ప్రీమెట్రిక్ దరఖాస్తులకు చివరి తేదీ: 31.08.2025 పోస్ట్‌మెట్రిక్ దరఖాస్తులకు చివరి తేదీ: 31.10.2025, జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన (దివ్యాంగులు) విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ది పొందగలరని సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వై.యస్.ఆర్. కడప జిల్లా తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించండి

**అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో, గత మూడు రోజుల నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. కార్యాలయం వద్ద వినూత్న పద్ధతిలో కళ్ళకు గంతలు కట్టి, శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు జిల్లా సిఐటియు అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్, పివి రమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. వీడిఎ, కరువు బత్యం ఇవ్వాలన్నారు. దుమ్ము, ధూళి, దుర్గంధం భరిస్తూ పట్టణ పరిశుభ్రతకు పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం సరికాదన్నారు. తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కూడా అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఆఖరికి రేషన్ కార్డులు కూడా తొలగిస్తున్నారు అన్నారు. షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారిశుధ్య కార్మికులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. గత 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలు అయిన



రిటైర్మెంట్ బెనిఫిట్స్, హామీలకు జీవోలు జారీచెయ్యాలని డిమాండ్ చేసారు. రిటైర్మెంట్ వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేసారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చెయ్యాలని కోరారు. చనిపోయిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను, పని పరికరాలను ఇవ్వాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా స్థానికంగా ఇవ్వాల్సిన, సబ్బులు, నూనెలు, చెప్పులు షూస్ , యూనిఫారం, రైన్ కోటు, లాంటి రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అట్టడుగు వర్గాలుగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మార్కెట్‌యార్డు చైర్మెన్ జంగాల శివరామ్‌కు బిజెపి నాయకులు సన్మానం



సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**మదనపల్లె, జులై 18 ప్రభాతవార్త :**

మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా నియామకమైన జంగాల శివరామ్‌ను పట్టణంలోని కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జర్మన్‌రాజు, బిజెపి సీనియర్ నాయకులు హరిక్రిష్ణల ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం జరిగింది. సన్మాన కార్యక్రమంలో ముందుగా జంగాల శివరామ్‌ను మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, మంత్రులు అచ్చెంనాయుడు, నాదేళ్ళ మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, పసుపులేటి హరిప్రసాద్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, గంగారపు రాందాస్‌చౌదరీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో హరిక్రిష్ణతో పాటు వెంకటరమణారెడ్డి, బిజెపి రూరల్ అధ్యక్షులు కొరపాటి శివ, అయ్యప్పస్వామి గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**ఒంటిమిట్ట జూలై 18( ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలిసిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం సందర్భంగా మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ పర్యవేక్షణలో అర్చకులు ఏలేశ్వరం. బాలగున్నారునాథ శర్మ( బాలు స్వామి) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ సూక్త, పురుష సూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తర శత నామావళి కుంకుమార్చన మహా నివేదన, మంగళ హారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆషాఢ మాస బహుళపక్ష అష్టమి సందర్భంగా సాయంకాలం అమ్మవారి శాల అధ్యక్షుడు సోమిశెట్టి. మనోహర్ బాబు ఆధ్వర్యంలో అర్చకులు వాసవి కన్యాపరమేశ్వరి మాత మూలవిరాట్ను శాకాంబరి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి వేదిక పైన అలంకరించడం జరిగింది. అనంతరం అమ్మవారికి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో సహస్రనామ ,అష్టోత్తర కుంకుమార్చన, దశ హారతులు, పూర్ణకుంభ హారతి, మహా నివేదన, మహా మంగళ హారతి, మంత్రపుష్ప పఠనము ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించడం జరిగింది. శాఖాంబరి అలంకారంలో ఉన్న వాసవి కన్యా పరమేశ్వరి మాతను కనులారా తిలకించుటకు భక్తులు ఆలయానికి తరలివచ్చి మనసారా అమ్మవారిని తిలకించి మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం, సారె సమర్పించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా అమ్మవారి కీర్తనలతో మార్మోగింది.

## రీజినల్ సైన్స్ సెంటర్‌లో శ్రీ భువన విద్యాలయం విద్యార్థులకు ద్వితీయ స్థానం




విద్యార్థులు రీజనల్ స్థాయిలో ప్రతిభ చూపిన దృశ్యం

**పీలేరు జూలై 18 ప్రభాతవార్త**

పిలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు, తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన ఉపగ్రహ తయారీ లో పాల్గొన్నారు. చిన్న ఉపగ్రహాన్ని రూపొందించడంలో విద్యార్థులు నైపుణ్యంగా పాల్గొని, అంతరిక్ష శాస్త్రంపై తమ ఆసక్తిని చాటారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కలిగిస్తూ, వారి సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడింది. శుక్రవారం జరిగిన క్విజ్ పోటీలో మొత్తం 16 పాఠశాలలు పాల్గొనగా, పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు రెండవ స్థానం సాధించి ప్రతిభను చాటారు. ఈ విజయంతో వారు తమ పాఠశాల పేరు గర్వపడేలా చేశారు. ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమారమాదేవి , ప్రిన్సిపల్ గుణాలక్ష్మి మాట్లాడుతూ,మా విద్యార్థులు రీజినల్ స్థాయిలో ప్రతిభను ప్రదర్శించి, రెండవ స్థానం సాధించినందుకు గర్వపడుతున్నాం. ఇది వారి కృషి, అంకితభావానికి నిదర్శనం. శాస్త్రీయ అవగాహనను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మా విద్యార్థులను ప్రోత్సహించుతూనే ఉంటాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఇతర పాఠశాలలతో అనుసంధానం కలుపుతూ, విజ్ఞాన మార్పిడి చేసుకునే అవకాశాన్ని పొందారు. భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ రంగాలలో శిక్షణ, ప్రయోగాలు, అన్వేషణ కోసం శ్రీ బోనా విద్యాలయం కట్టుబడి ఉందని వారు తెలిపారు.

## శాకంబరీ అలంకరణలో భద్రకాళి మాత



**చాపాడు. జూలై 18. ప్రభాతవార్త :**

మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ఆషాడ బహుళ అష్టమి సందర్భంగా శుక్రవారం భద్రకాళి మాత శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేకువ జామున గణపతి పూజ, శ్రీ భద్రకాళి అమ్మవారికి పంచామృతాభిషేకం, మంగళ హారతితో శాకంబరి రూపంలో దర్శనం, అనంతరం సాయంత్రం సామూహిక కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదముల కార్యక్రమములు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, కార్య నిర్వహణాధికారి. కే. శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో ఆషాడమాస శాకంబరీ దేవి

**రాజంపేట, జూలై18 ప్రభాతవార్త**



ఆషాడ మాసం చివరి శుక్రవారం కావడంతో రాజంపేట అమ్మవారి శాలలో వాసవి మాతను శాకంబరీ దేవిక అలంకరించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి మాతను శాఖంబరి దేవి అలంకారంలో మొత్తం కూరగాయలతో అలంకరించారు. వివిధ రకాల కూరగాయలు, కరివేపాకు, వేపాకు ఇతర ఆకుకూరలు కూడా ఇందులో వినియోగించారు. అలంకరణ అనంతరం ఆలయ అర్చకులు నరసింహ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి రథంలో అమ్మవారిని గర్భగుడి చుట్టూ ఊరేగించారు. శాఖంబరిదేవి ఉత్సవాలలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజం నిర్మిద్దాం




**పులివెందుల,జూలై 18, ప్రభాత వార్త:**

మత్తు రహిత సమాజ నిర్మాణానికి మనందరం కలిసికట్టుగా కృషి చేయవలసిన అవసరం ఉందని పట్టణ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు ఎన్ఎస్ఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పట్టణ సీఐ చాంద్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో స్నేహం మాటున సరదాగా మత్తు అలవాటుతో నేటి యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది అని ఇలాంటి తరుణంలో మనందరం కలిసికట్టుగా మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ఈ తరం కొంతమంది యువతులు మత్తు పదార్థాల అలవాటు కారణం గా రేపటి తల్లులు అయ్యే సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని, ఈ మత్తు పదార్థాలు అలవాటు ఉన్న వారి ఆరోగ్యం క్షీణించడం తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా వెనుకబాటు పడటంతో పాటు సమాజం లో గౌరవం కోల్పోవడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజం లో గౌరవం గా ఉండాలంటే ప్రతి కుటుంబం లోనూ ఆరోగ్యం గా ఆనందం తో ఉండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు అని అలాగే తోటి వారికి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాల నారాయణ, ఉమెన్స్ సెల్ కో. ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ లిఖిత, సృజన, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.





నిన్నటిరోజు అనగా 17/07/2025 గౌరవ DEOని ప్రత్యేకంగా కలిసి చెన్నంపల్లె పాఠశాల నిర్మాణం గురించి అడిగి నాను, సానుకూలంగా స్పదించారు, తగినచర్యలు తీసుకుంటామని చెప్పారు.. S షామీర్ హుసేన్ PSHM, చెన్నంపల్లె.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**పీలేరు జూలై 18 ప్రభాతవార్త ;**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ మెయిన్ స్కూల్ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్గా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, కలరా తదితర వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధుల నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫ్యారూఖాన్, ఉపాధ్యాయులు నరసింహులు, వైద్య సిబ్బంది. చిన్నప్ప, మనోహర్, శివప్రసాద్, హెచ్ఐ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



**తంబళ్లపల్లె జూలై 18 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ సుడిగాలి పర్యటన చేశారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, సచివాలయాలు, అంగన్వాడీలలో తనిఖీలు చేపట్టి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. తొలుత అంగళ్లులోని బి.సి గురుకుల పాఠశాల సందర్శించారు. విద్యార్థుల మెనూతో పాటు విద్యా విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి చేశారు. తంబళ్లపల్లె సిహెచ్సిలో రక్త పరీక్షల వార్డు, ఎక్సరే యూనిట్, ఆపరేషన్ థియేటర్, ఓపి తో పాటు హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. రోగులకు సకాలంలో వైద్యం, రాత్రి పూట డాక్టర్, ఆసుపత్రిలో కాల్పులు, అత్యవసర కేసులు తదితర సమస్యలపై మెడికల్ ఆఫీసర్ తేజస్విని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ సందర్శించి పాఠశాలలో టెన్త్ విద్యార్థుల ప్రతిభ ను ప్రశంసించి ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపకులు,ఎంఈఓ త్యాగరాజును అభినందించారు. కస్తూరిబా గురు కులంలో బాలికల సౌకర్యాలు, విద్యా విధానంపై ఆరా తీశారు. అనంతరం గోపి దిన్నే సచివాలయంలో ఐవిఆర్ సర్వేపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్టి గురుకుల పాఠశాల నిర్వహణపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వాహకులు సకాలంలో లేకపోవడం కనీసం విద్యార్థుల విద్యా విధానం అవగాహన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణపై నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా, మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడి స్థలంలో అక్రమ నిర్మాణాలను చేపట్టడం తగదు

**ప్రొద్దుటూరు, జులై 18, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని పిఎన్ఆర్ ఎస్టేట్‌లో గుడికి కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి విక్రయించే ప్రయత్నాలు తగదని తక్షణమే విరమించుకోవాలని పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, మరియు ఆ ప్రాంత వాసులు అమ్మవారి భక్తులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పిఎన్ఆర్ ఎస్టేట్స్ లోని గుడి దగ్గర అక్రమ నిర్మాణాలను చేపట్టేందుకు వేసిన మార్కింగ్ సమీపంలో కొత్తపల్లి పంచాయతీ సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఎన్ఆర్ ఎస్టేట్ నందు 1994లో మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి కుమారుడు మురళీధర్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో చౌడేశ్వరి అమ్మవారి గుడి ఏర్పాటు చేశారని, అప్పటి నుండి ఈ కాలనీ వాసులతో పాటు ఖాదరాబాద్, లింగాపురం, కొత్తపల్లి గ్రామాల నుండి భక్తులు ఈ అమ్మవారిని కొలుస్తున్నారని, పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో ఈ కాలనీలో పిఎన్ఆర్ ఎస్టేట్ పేరుతో భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి వెంచర్లు ప్రారంభించిన సమయంలో చౌడేశ్వరి అమ్మవారి గుడి కోసం 20 సెంట్లు కేటాయిస్తూ బ్రోచర్లో కూడా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 20 సెంట్లు కేటాయించిన గుడి ఆవరణలో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.



కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఆయన తండ్రి పుత్తా నరసింహ రెడ్డిని సంప్రదించామని చెబుతూ గుడి వెనుక, ప్రక్కన కమర్షియల్ రూములు ఏర్పాటు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని ఇందుకు తాము ఒప్పుకోమని, తమ గుడి స్థలంలో వేరే నిర్మాణాలు జరపరాదని స్పష్టం చేశారు. ఈ విషయం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి తెలిపామని, రానున్న సోమవారం స్పందనలో కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విషయమై కొత్తపల్లి సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కూడా అమ్మవారి భక్తులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామచంద్రారెడ్డి, పిఎన్ఆర్ ఎస్టేట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట సుబ్బారెడ్డి, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసిన మండల జనసేన నాయకులు



**రామసముద్రం, జులై 18 ప్రభాతవార్త**

నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకలైన జంగాల శివరాం ను మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, జనసేన లో పనిచేస్తున్న మా జంగాల శివరాంకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే షాజహాన్ భాషకు జనసేన పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. అలాగే మండల స్థాయిలో ఉన్న జనసేన నాయకులకు , కార్యకర్తలకు గౌరవ హోదాలు కల్పిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ సనా ఉల్ల, మండల ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, మండల నాయకులు కే ఎం బాబు, క్రాంతి కుమార్ గౌతమ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**పులివెందుల,జూలై 18, ప్రభాత వార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి అని, సమగ్ర ఆధునిక బోధన పద్ధతులల్లో ప్రభుత్వ జూనియర్ విద్యార్థులకు బోధన అందించి పోటీ తత్వం నింపాలి అని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. కళాశాలలోని రికార్డులలోటు పాట్లపై అనేక పిర్యాదులు వచ్చాయని, పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేనియెడల శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయం లను పరిశీలించారు. విద్యార్థులను కలసి ఉపాధ్యాయులు భోదిస్తున్న తీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం సరిగ్గా పెడుతు న్నారా, చదువు బాగా చెపుతున్నారా అని విద్యార్థులును అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు నాణ్యమైన



విద్యనందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న విద్యార్థితో మాట్లాడి అతని ఆరోగ్య సమస్యపై ఆరా తీశారు. కడప రిమ్స్ నందు చికిత్స చేయిస్తానని విద్యార్థికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూగుట్ల రాఘవ రెడ్డి ముచ్చుమర్రి మహేష్, పి .జ్ఞానేశ్వర్ నాయుడు,, మల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

**పీలేరు జూలై 18 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణ కిషోర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని కాన్పుల గది. మరుగుదొడ్ల పరిశీలించారు. అలాగే ఓపీ, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్యులు సమయ పాలన పాటిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, వైద్యులు శ్రీగిరిష, చంద్రశేఖర్ నాయక్, హెచ్ఎ కొండయ్య, సూపర్ వైజర్ కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.





కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్

అన్నమయ్య జిల్లా

కలికిరి, వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 19.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086